
ఉషశ్రీ ప్రొడక్షన్స్
మానవుడు-దానవుడు
నిర్మాత:పి.చిన్నపరెడ్డి M.Sc.,
దర్శకత్వం:పి.చంద్రశేఖరరెడ్డి B.A

నటీనటులు

శోభన్ బాబు, సత్యనారాయణ, ముక్కామల, రాజబాబు, ఆర్జా జనార్దనరావు, కె. వి. చలం, మాస్టర్ ఆదినారాయణ, పి. జె. శర్మ మరియు కృష్ణంరాజు (గెస్ట్).

శారద, కృష్ణకుమారి, జయకుమారి, మీనాకుమారి, మాలతి, మంజుల మరియు జ్యోతిలక్ష్మి.

సాంకేతిక వర్గం

కథ, చిత్రానుకరణ	పి. చిన్నపరెడ్డి, M. Sc.,
మాటలు	మోదుకూరి జాన్సన్, B.A., B.L.,
ప్రొడక్షన్ మేనేజర్స్	జి. గన్నయ్య, కె. నరశింహారావు.
ప్రెస్ పబ్లిసిటీ	వీకే
పబ్లిసిటీ డిజైన్స్	చిత్రకళ, గీతా, ఈశ్వర్.
స్టిల్స్	శ్యాంకుమార్
కాస్ట్యూమ్స్	బి. బాలకృష్ణ
సహాయ దర్శకులు	ఆర్. రాజానందరెడ్డి, ప్రేమ్‌కుమార్, B. Sc.,
సహకార దర్శకుడు	అన్నే మోహనగాంధి, B. Sc.,
కళ	వి. సూరన్న, B. A.,
కూర్పు	వి. అంకిరెడ్డి
అసోసియేట్ ప్రొడ్యూసర్స్	పి. ప్రకాష్‌రెడ్డి, B. Sc., బి. యిన్నారెడ్డి M. Sc.,
సంగీతం	అశ్వద్ధామ
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	కె. సుఖదేవ్
దర్శకత్వం	పి. చంద్రశేఖరరెడ్డి, B. A.,
నిర్మాత	పి. చిన్నపరెడ్డి, M. Sc.,
సోల్ డిస్ట్రిబ్యూటర్స్	అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్.
విడుదల	నవయుగ

పాత్రల పరిచయం

డాక్టర్ వేణు (శోభన్‌బాబు) చెప్పిన కథ :



చిన్నప్పుడే నా అక్కను నా నుండి దూరంచేసిన ఆ ముగ్గుర్ని చంపి నా పగ తీర్చుకుందామనుకున్నాను. కాని ఏ చేతులో వాళ్ళను చంపాలనుకున్నానో, ఏ చేతులో వాళ్ళ గుండెలు పిండి రక్తం తాగాలనుకున్నానో ఆ చేతుల్తో వాళ్ళలో ఒకడికి రక్తం తుడిచి కట్టు కట్టాల్సి వస్తుందని ఊహించలేక పోయాను. ఇప్పుడు నా కర్తవ్యం ఏమిటి? నా అక్కకు తమ్ముడిగా ప్రతీకారం తీర్చుకోవటమా? సేవా భావం, క్షమా హృదయం పెంచుకున్న డాక్టరుగా వాడ్ని బ్రతికించడమా?

జగన్ (శోభన్‌బాబు) చెప్పిన కథ :



చిల్లర దేవుళ్ళకు మొక్కే అలవాటు, చిల్లర నేరాలు చేసే పొరపాటు ఎన్నడూ చెయ్యను. ఏవైనా పెద్దపనులు అంటే ప్రాణాలు తియ్యటం, వాటికితగ్గ ఫీజు వసూలు చెయ్యటమే నా ముఖ్యవృత్తి. పేద వాళ్ళ కన్నీళ్ళను పెగ్గెడు విస్కీగా మార్చి తాగే భుజంగంలాంటి వారి కన్నీళ్ళు నాకు మాత్రం కైపెక్కించవు! డాక్టర్ వేణును యీ లోకంనుండి పంపించివేస్తే ఎలాంటి ఫీజయినా యివ్వటానికి సిద్ధమన్నాడు భుజంగం. "ఓకే" అన్నాను. వేణుని చంపాను. ప్రతిఫలంగా అతని కూతురు రాధ నిచ్చి పెళ్ళి చెయ్యమన్నాను. నా కంఠంలో ప్రాణముండగా ఆ పని చెయ్యనన్నాడు. "ఆల్‌రైట్" అతని మాటెందుక్కాదనాలి. ప్రాణంతీసే రాధను నా దాన్ని చేసుకుందామనుకున్నాను. అయినా మామగారితో కాళ్లు కడిగి కన్యాదానం చేయించుకోకపోతే ఎలా?

భుజంగం (సత్యనారాయణ) చెప్పినకథ :



మానవుని లోని మానవత్వానికి విలువలేదు. దానవత్వానికే లోకం దాసోహం అంటుంది. ఆ కిటుకు తెలుసుకునే ప్రవర్తించాను. అందుకే నేను కోటికి పడగెత్తాను. కాని చేయమన్న హత్యలు చేశాడు కదా అని జగన్‌కు ఎలాంటి ఫీజయినా ప్రతిఫలంగా యివ్వటానికి సిద్ధమన్నాను. కాని అది నా కన్నకూతురి జీవితమని తెలిసి అదిరిపోయాను. నా ప్రాణం తీసైనా రాధను చేసుకుంటానని బెదిరించాడు. ఇప్పుడీ నరరూప రాక్షసుడ్ని వదిలించుకోవటం ఎలా ?

దాదా (ముక్కామల) చెప్పినకథ :

తప్పుచేసినవాడ్ని శిక్షించడం దానవ లక్షణం. తప్పు చేసినవాడ్ని క్షమించడం, మానవ లక్షణం. ఆ తప్పును క్షమించడమేకాదు తిరిగి ఉపకారం చెయ్యడం దైవలక్షణం.



ఆ దైవగుణాలకే ఈ చదువులు పదవులు.

కాని చదువు, సంస్కారం వున్న వేణులో రగిలే యీ ప్రతీకార వాంఛను మాన్పాలని ప్రయత్నించాను. పగ మనిషిని దానవుడిని చేస్తుందని నచ్చచెప్పబోయాను. కాని ఫలితం....?

రాజు (రాజబాబు) చెప్పిన కథ :



పేరుకు తగటు గుణంలోకూడా రాజానే. శాల్తీలను గల్లంతు చేయటంలాంటి పెద్దపనులు మా గురువు జగన్ పని. దానికితగ్గ చిన్నపనులు చెయ్యటం నా పని. సమయానుకూలంగా మానవుడు దానవుడు కావాలి, దానవుడు మానవుడుకావాలి.

రాధ (శారద) చెప్పిన కథ :



విచిత్ర పరిస్థితుల్లో వేణుతో పరిచయ మయ్యింది. తగువు మా యిద్దర్నీ కలిపింది. చదువులు మమ్మల్ని పెనవేశాయి. డాక్టర్‌వృత్తి మా యిద్దరికి శాశ్వతంగా బ్రహ్మముడి వేసింది. కాని పచ్చగాసాగే మా సంసారంలో జగన్ నిప్పులు పోశాడు. నా వేణుని నా నుండి దూరం చేశాడు. నేనేంకావాలి ?

సీత (కృష్ణకుమారి) చెప్పిన కథ :



అయిన వాళ్ళుండి కూడా వాళ్ళకు కాని దాన్ని, ఎవ్వరికీ లేని దాన్ని, తోడబుట్టిన తమ్ముడ్ని "తమ్ముడూ అని పిలుచుకోలేని నిర్భాగ్యురాలిని. కాని యీ జీవితం ఎవరి కోసం ?.... ఎంత కాలం ?....

పాటలు

పాట నెం. 1

రచన : దాశరధి   పాడినది : సుశీల

సీత : అమ్మలాంటి చల్లనిది
లోకమొకటి వుండిలే
ఆకలి ఆలోకంలో
లేనే లేదులే ॥అమ్మలాంటి॥

మమతలే తేనెలుగా
ప్రేమలే వెన్నెలగా
చెలిమి, కలిమి, కరుణా
కలబోసిన లోకమది ॥అమ్మలాంటి॥

పిడికెడు మెతుకులకై
దౌర్జన్యం దోపిడీలు
కలతలూ కన్నీళ్ళూ
కనరాని లోకమది ॥అమ్మలాంటి॥

ఆకలితో నిదురపో
నిదురలో కలలుకను
కలలో ఆలోకాన్ని
కడుపునిండ నింపుకో ॥అమ్మలాంటి॥

పాట నెం. 2

రచన : మోదుకూరి జాన్సన్   పాడినవారు : సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి & కోరస్

రాధ : ఓయ్! బోయ్! ఓ అబ్బాయో!
నిలు నిలు నిలు నిలబడు
మే మడిగినదానికి బదులిడు
జీవితంలో ఎన్నికలొస్తే
కన్నెపిల్ల ఓటేయ వస్తే
ఏమిటయ్యా నీ గుర్తు
చూపవయ్యా మన గుర్తు

1 వ. అమ్మాయి : జీవితమంటే చదువులే
పడుచులంటే పుస్తకాలే

ఎన్నికలు నా కొద్దు
కన్నెపిల్ల లసలొద్దు

రాధ : పెళ్ళిచూపుల పండుగ వొస్తే
మూగబాసల మనువు కుదిరితే
ఎంత నీ ఖరీదు
అందుకే నా తర్ఫీదు

2 వ, అమ్మాయి : పెళ్ళంటే ఓ పీడకల
మనువంటే ఓ మాయవల
పెళ్ళీ గిళ్ళీ నా కొద్దు
మనువు మనసు అసలొద్దు

రాధ : పండు వెన్నెల విరహం పూస్తే
విరులు నీపై మరులు కురిస్తే
ఏమిటయ్యా జవాబు
చెప్పవయ్యా నా బాబు

3 వ, అమ్మాయి : పండు వెన్నెల ప్రేమ కవిత్వం
విరులు మరులు వింత పైత్యం

అందుకే యీ కంగారు
అయితినమ్మా బేజారు.

పాట నెం. 3

రచన : పాడినవారు :
ఉషశ్రీ L. R. ఈశ్వరి & పితాపురం

ఆడ : కొప్పుచూడు కొప్పందంచూడు
కొప్పున వున్న పూలను చూడు
మగడా నే మునుపటి వలెనే లేనా ?

మగ : ఆహా ! అలాగా !
కొప్పులో పూలెక్కడివే ?
నీ కొప్పులో పూలెక్కడివే ?

ఆడ : ఆవా ?
కట్టెలకోస మెళితే నే కట్టెలకోసమెళితే
కొమ్మతగిలి కొప్పు నిండింది మావా !
ముక్కుచూడు ముక్కందంచూడు
ముక్కునవున్న ముక్కెరచూడు
మగడా ! నే మునుపటివలెనే లేనా ?

మగ : ఆఁ ! ఆహా !
బుగ్గమీద గాటెక్కడిదే ?
నీ బుగ్గమీద గాటెక్కడిదే ?

ఆడ : అదా !
కోమటింటికెళితే నే బెల్లం తూయమంటే
తక్కెట్లో రాయొచ్చి తగిలింది మావా ?
నడుముచూడు నడుమందంచూడు
నడుమునవున్న బిగువునుచూడు
మగడా ! నే మునుపటివలెనే లేనా ?

మగ : ఆఁ ! అదిసరే !
గంపకింద వాడెవడే ?
యీ గంపకింద వాడెవడే ?

ఆడ : ఆహా ! వాడా
పక్కింటి పోరగాడు
పెట్టాను పట్టబోయి, కోడిపెట్టాను పట్టబోయి
గంపకింద నక్కినక్కి కూకున్నాడు మావా.

పాట నెం. 4

రచన : సి. నారాయణరెడ్డి
పాడినది : ఎల్. ఆర్. ఈశ్వరి

కుసుమ : కంచెకాడ, మంచెకాడ, కందిచేను గుబురుకాడ
ఏటికాడ, గున్నమావితోటకాడ, సందెకాడ
మాటువేశాను–పొంచిచూశాను–దారికాశాను
నీ కోసం
నీ షోకైన మగసిరి కోసం
సింతపూల రైకతొడిగి
సింహాచలం నేను బోతే
గుంటనక్క గుర్రుమన్నది
నాగుండెల్లో ఝల్లుమన్నది
అపుడు నేనేం చేశాను
అన్ని దిక్కులు చూశాను
తళుక్కుమని ఒక మెరుపు మెరవగా
దౌడుతీసి యిటువచ్చాను ॥నీ కోసం॥

రంగు రంగుల కోకకట్టి
ఒంగోలుకు నేనుపోతే
పోట్లగిత్త ఎదురుపడ్డది
బుగులు బుగులై నామనసు చెడ్డది
అపుడు నేనేం చేశాను
అమ్మమ్మను తలపోశాను
గిత్తనువంచె మొనగాడెవడని
తత్తరపడి యిటువచ్చాను ॥నీ కోసం॥

వంకసిగలో పూలుపెట్టి
వరంగల్‌కూ నేను పోతే
కోడెకాడే కన్నుగొట్టెనే
వాడవాడా నవ్వబట్టెనే
అపుడు నేనేమయ్యాను
ఆవిరావిరై పోయ్యాను
ఈ దోరవయసు నను బతకనివ్వదని
ఊరు విడిచి ఉరికొచ్చాను ॥నీ కోసం॥

పాట నెం. 5

రచన : పాడినది :
సి. నారాయణరెడ్డి యస్. పి. బాలసుబ్రమణ్యం

నేపధ్యగానం : ఎవరు వీరు ? ఎవరు వీరు ?
దేశమాత పెదవిపైన మాసిన చిరునవ్వులు
మనసులేని పిడికిలిలో నలిగి పడిన పువ్వులు
ఎవరు వీరు ? ఎవరు వీరు ?
ఆకలి కమ్ముడుపోయిన అపరంజి బొమ్మలు
చెక్కిలివన్నెలు చెరిగిన చిగురాకు రెమ్మలు
ఎవరు వీరు ? ఎవరు వీరు ?
పొరపాటున అబలలుగా పుట్టిన విధివంచితలు
బుసకొట్టే కామాగ్నికి విసిరేసిన సమిధలు
ఎవరు వీరు ? ఎవరు వీరు ?
కన్నెలుగానే పాపలగన్న వింత తల్లులు
రొమ్ముకింద మమతలణచుకున్న పాలవెల్లులు
ఎవరు వీరు ? ఎవరు వీరు ,

కసిదాగిన కళ్ళు, సలసల కాగిన కన్నీళ్ళు
నవ్వలేక, ఏడ్వలేక నిట్టూర్చే శవాలు_నడిచే
జీవచ్ఛవాలు
ఎవరోకాదు, వీరెవరోకాదు
ఆదేవుడు సృష్టించిన పశతులు
ఈ మనిషే దిగజార్చిన పతితలు
ఎవరో తెలుసా, యింకెవరో తెలుసా
మనరక్తం పంచుకున్న ఆడపడుచులు
మనం జారవిడుచుకున్న జాతి పరువులు
ఈ ఆడపడుచులు మనజాతి పరువులు

పాట నెం. 6

రచన : పాడినవారు :
సి. నారాయణరెడ్డి యస్. పి. బాలసుబ్రమణ్యం&కోరస్.

వేణు : అణువు అణువున వెలసిన దేవా
కనువెలుగై మము నడిపించరావా ॥అణువు॥
మనిషిని మనిషే కరిచేవేళ
ద్వేషం విషమై కురిసే వేళ
నిప్పులు మింగి నిజమును తెలిపి
చల్లని మమతల సుధలనుచిలికి
అమరజీవులై వెలిగిన మూర్తుల
అమృత గుణం మా కందించరావా ॥అణువు॥

జాతికి గ్రహణం పట్టిన వేళ
మాతృ భూమి మొరపెట్టిన వేళ
స్వరాజ్య సమరం సాగించి
స్వాతంత్ర్య ఫలమును సాధించి
ధన్య చరితులై వెలిగిన మూర్తుల
త్యాగనిరతి మా కందించరావా ॥అణువు॥

వ్యాధులు బాధలు ముసిరే వేళ
మృత్యువు కోరలు సాచే వేళ
గుండెకు బదులుగ గుండెను పొదిగి
కొన వూపిరులకు వూపిరి లూది
జీవనదాతలై వెలిగిన మూర్తుల
సేవాగుణం మా కందించరావా ॥అణువు॥

పాట 7

రచన : సి. నారాయణరెడ్డి పాడినది : సుశీల

రాధ : పచ్చని మన కాపురం
పాలవెలుగై, మణి దీపాలవెలుగై
కలకాలం నిలవాలి
కలకల లాడాలి ॥పచ్చని॥

నీ గుండెల సవ్వడిలోన
నా గుండెల గుసగుసలుంటే
నీ కంటి పాపలలోనా
నా కలల రూపాలుంటే
మన బ్రతుకే అనురాగానికి
ప్రతిరూప మౌనులే ॥పచ్చని॥

నీవులేని క్షణమైనా
నా కనులకు ఒక యుగమై
మన యిరువురి కలయికలో
యిరుమేనులు చెరిసగమై
ప్రాణంలో ప్రాణంగా
పరవశించిపోవాలి. ॥పచ్చని॥

పాట 8

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు : సుశీల& కోరస్

రాధ : వ్యాధులు బాధలు ముసిరేవేళ
మృత్యువు కోరలు సాచేవేళ
పేదసాదలకు పెన్నిధిగా
మానవసేవే పరమావధిగా
అసువులు బాసిన ఆ మహనీయుని
ఆత్మబలం మాకందించరావా ॥అణువు॥

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4

